క్లుప్తంగా

డిగ్రీలో ప్రవేశాలకు రేపే చివరి అవకాశం

వర్ధన్నపేట : ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు దోస్త్ ద్వారా డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి స్పెషల్ డ్రైవ్ ఈ నెల 4తో ముగుస్తోందని ఇదే చివరి అవకాశం అని వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 98498 25059 నంబరుకు సంప్రదించాలన్నారు.

వల్మిడికి తరలిరావాలి



రాయపర్తి : పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో సీతారామస్వామి ఆలయ ప్రతిష్ఠ (సోమవారం) కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని రాయపర్తి మండలకేంద్రంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బొట్టుపెట్టి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సారంగం, వనజారాణి, ఎండీ నయీం, సర్పంచ్ నర్సయ్య, సుధాకర్, ఎండీ ఉస్మాన్, ఉప్పలయ్య, నర్సింహమూర్తి తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



సంగెం : మండలంలోని పలు గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ జి.రాజ్‌కుమార్ శనివారం సందర్శించారు. ఎల్గూర్‌స్టేషన్, ఎల్గూర్‌రంగంపేట, తిమ్మాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సందర్శించి ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలకు 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేసేందుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు స్వప్న, స్రవంతి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

కదారిగూడెంలో సోషల్ ఆడిట్



వర్ధన్నపేట : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై శనివారం మండలంలోని కదారిగూడెంలో సర్పంచ్ మంద సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిధులు పంచాయతీ రాజ్ పనులు, ఆర్‌డబ్ల్యూఎస్ పనుల బిల్లులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్ అన్నారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో లేబర్‌కార్డులు పొందిన వారికి శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి నుంచి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ సంస్థ బాధ్యులు సందీప్, రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేట 19వ వార్డుకు చెందిన అందె మల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మల్లయ్య మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కాటా ప్రభాకర్, గాజుల రమేష్, మాదాసి రవి, నాడెం నగేష్, కార్యదర్శులు గొర్రె నవీన్, చింతల క్రాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన మల్లవెల్లి సంతోష్ మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి కొండా సురేఖ–మురళి తరుపున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

దుగ్గొండి: గిర్నిబావిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాసరెడ్డి తదితరులు



పర్వతగిరి: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట: నివాళులర్పిస్తున్న సమ్మెట సుధీర్ తదితరులు



వైఎస్సార్ సేవలు మరువలేనివి

జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు నాయకులు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్ వర్క్



చెన్నారావుపేట: లింగగిరిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు, నాయకులు



వర్ధన్నపేట: ఇల్లందలో..



ఖానాపురం: ధర్మరావుపేటలో..



పర్వతగిరిలో..



చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ..



నల్లబెల్లి: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నర్సంపేట : చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మైదం మాణిక్యం, మైదం మల్లయ్య, మాదారపు అభిషేక్, పలువురు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్, నన్నపోయిన రమేష్, ఆవుల రాములు, చిన్నం కుమార్, చరణ్‌కుమార్, రాములు, నంద సోమయ్య, చీకటి చిన్నరాజు, ఓరగంటి ప్రభాకర్, జక్కుల సల్మా, అనుముల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

వర్ధన్నపేట : పదో తరగతి పరీక్షలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం సురేందర్ అన్నారు. అభయ ట్రస్టు వారు వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ స్థాయి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానోత్సవం శనివారం పాఠశాలలో నిర్వహించారు. ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులు సుప్రియ, దుర్గకు ట్రస్టు తరపున రూ.5 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తోటకూరి రాజమణి, అన్వర్, భరత్ కుమార్, సుధాకర్, బషీర్, సురేందర్ రెడ్డి సుమతి, ప్రకాష్, కుమార్, వెంకన్న, సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



చెన్నారావుపేట: క్షీరాభిషేకం చేస్తున్న ముస్లింలు

చెన్నారావుపేట : మసీదుల అభివృద్ధికి రూ.43 లక్షలు నిధులు మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్ర పటాలకు ముస్లింలు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం క్షీరాభిషేం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, ఎండీ అయ్యూమ్, ఎంఏ గఫార్, ధరావత్ శ్రీను, జున్నూతుల రాంరెడ్డి, కంది కృష్ణచైతన్య, మహేందర్‌రెడ్డి, రఫీక్, యాకూబ్, బషీర్, పాషా, అమీర్ తదితరులు ఉన్నారు.



గీసుకొండ: కొనాయమాకుల వద్ద వీఓఏలు

వీఓఏల సంబురాలు

గీసుకొండ : మండలంలోని కొనాయమాకుల మండల సమాఖ్య కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ తమకు వేతనాలను పెంచినందుకు వీఓఏలు శనివారం సంబురాలు నిర్వహించారు. సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు వారు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. సెర్ప్ సీసీలు కోల శోభారాణి, గడ్డి అశోక్, సుజాత, సీఏలు పాల్గొన్నారు.

దశలవారీగా 'గృహలక్ష్మి'



చెన్నారావుపేట : ఇల్లు లేని పేదలకు దశలవారిగా గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేస్తామని బీఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి గూడు కల్పించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కంది కృష్ణచైతన్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, మాదాసి కుమారస్వామి, మూడు రమేష్, రాజు, చంద్రమౌళి, రుద్రమచారి ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నర్సంపేట మండలం మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఎర్రబెల్లి' గెలుపునకు కృషిచేయాలి



మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు, గోపాల్‌రావు

రాయపర్తి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కలిసి కట్టుగా కృషిచేయాలని ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు కోరారు. శనివారం మండలంలోని కొలన్‌పల్లి, బురహాన్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల మండల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావుతో కలిసి కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గాన్ని అధిక నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన విషయాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలని కోరారు.

నిత్యం ప్రజాసేవే లక్ష్యంగా..

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజాసేవే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత లైసెన్స్ మేళాను సందర్శించారు. ఈ సందర్భంగా మేళాకు వచ్చేవారి కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేశ్ తనయుడు అరూరి విశాల్ లైసెన్స్ మేళాను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ గారె నర్సయ్య, రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు చేయూత

దామెర : కులవృత్తులకు చేయూతనిస్తూ వారు ఆర్థికవృద్ధి సాధించేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ గండు రాము అన్నారు. మండలంలోని సీతారాంపూర్‌లో ప్రభుత్వం అందజేస్తున్న 12 యూనిట్ల గొర్రెలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి గడపకు బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి దీపిక, సర్పంచ్ తుత్తురు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మైల చిన్నరాజు, యాదవ సంఘం సభ్యులు మైల మొగిలి, తుత్తురి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటించాలని దీక్ష



దీక్ష చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

నర్సంపేట : రాష్ట్రంలో 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ తక్షణమే ప్రకటించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు జయ్యరపు అఖిల్, నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట శనివారం ఒక్క రోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు లెక్కలతో తక్కువ పోస్టులు వేసి చేతులు దులుపుకుంటోందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మెగా డీఎస్సీ పేరిట 50వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. అదే తరహాలో మెగా డీఎస్సీ వేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్‌కుమార్, నాయకులు మంద శివ, మండల భరత్, ఇమ్మడి రంజిత్, రితీష్, సందీప్‌నాయక్, సుధీర్, అఖిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సింహగర్జనను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నర్సంపేట : హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే బీసీల సింహగర్జన సభను జయప్రదం చేయాలని బహుజన ఐక్య వేదిక గౌరవ సలహాదారుడు బానోత్ సంగులాల్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు వాసు నాయక్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్ కోరారు. ఈ మేరకు పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం బీసీల సింహగర్జన సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం నుంచి బీసీ కులాలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు కూడా బీసీల రాజకీయ సత్తా, ఐక్యతను చాటాలన్నారు. బీసీ సంఘం జిల్లా ముఖ్య సలహాదారులు, బహుజన ఐక్య వేదిక కన్వీనర్ డాక్టర్ వీఎం.జయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పెండెం భాస్కర్, సాంబరాతి మల్లేషం, బీఎస్పీ జిల్లా నాయకుడు బుర్రి సాగర్, ఒంటరి రాములు, స్వేరో నాయకులు చింత సదానందం, బచ్చు రఘుపతి, శీరంశెట్టి రాజేందర్, మద్దెల కొమురయ్య పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలతో పురుగుల నివారణ

- పత్తి పంటకు ఆశించిన గులాబీ రంగు పురుగు
- సస్యరక్షణ చర్యలు చేపట్టాలి
- మండల వ్యవసాయ అధికారి ఎగిడి నాగరాజు



పత్తి పంటకు పురుగు నివారణ మందు పిచికారీ చేస్తున్న రైతు (ఫైల్)

నెక్కొండ : రైతులు సాగు చేస్తున్న పత్తి పంటలో గులాబీ రంగు పురుగులు ఆశించాయి.. ఈ పురుగుల ఉధృతి అధికమై పంటకు తీవ్ర నష్టం కలిగిస్తోంది.. కాబట్టి అన్నదాతలు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. నెక్కొండ మండల వ్యవసాయ అధికారి ఎగిడి నాగరాజు మాటల్లో.. పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగుల నివారణకు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. పంటలో పురుగు ఉధృతి, ఉనికిని తెలుసుకొని నివారణ చర్యలు చేపట్టాలి. గులాబీ రంగు పురుగు మహమ్మారి వ్యాప్తి చెంది పత్తి, పూత, పిందె, కాయలను తినేస్తోంది. సెప్టెంబర్, అక్టోబర్‌లో ఆశించే గులాబీ రంగు పురుగు ఇప్పుడు పత్తిని ఆశిస్తే పంటకు తీవ్ర నష్టాన్ని కలుగుతుంది. దీంతో పంట దిగుబడి రాక, రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. పత్తి పంట చేతికొచ్చిన వెంటనే మోడులను తొలగించకుండా అలాగే ఉంచడంతో పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉంది. పత్తి తీసిన మోడులను తొలగించి భూమిని దుక్కి దున్నాలని చెప్పారు. పత్తి మోళులను తొలగించనంత వరకు చిగురిస్తూ పూత, పిందె వస్తూనే ఉంటాయని తెలిపారు.

సస్యరక్షణ చర్యలు..

- పంట మార్పిడి పద్ధతి తప్పక పాటించాలి.
- వేసవిలో లోతు దుక్కులు చేయాలి. 25 శాతం సేంద్రియ ఎరువులు, 75 శాతం రసాయన ఎరువులు వాడాలి.
- పత్తిలో 1:2 లేదా 1:3 నిష్పత్తిలో అంతర పంటలు సాగు చేయాలి.
- ఎకరాకు నాలుగు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బుట్టలో గులాబీ రంగు పురుగులు 8 పడితే తగు జాగ్రత్తలు పాటించాలి.
- పురుగు గుడ్లను, మొదటి దశ పిల్ల పురుగులను నివారించడానికి 5 శాతం వేప గింజల ద్రావణాన్ని (10 కిలోల వేపగింజల పొడి 200 లీటర్ల నీటిలో 24 గంటలు నానబెట్టి వడబోసిన ద్రావణాన్ని పైరుపై పిచికారీ చేయాలి)
- ముఖ్యంగా పంట తర్వాత, పంట అవశేషాలను నాశనం చేయాలి.



ఎగిడి నాగరాజు, ఏఓ

పూర్తిస్థాయి పరిహారం ఇచ్చి ఆదుకోవాలి



పరిహారం చెక్కుల పంపిణీ వద్ద రైతులు

గీసుకొండ : తమ పంటలు సైతం పూర్తిస్థాయిలో నష్టపోయాయని, ప్రభుత్వం అరకొరగా పరిహారం మంజూరు చేసిందని గీసుకొండ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో నష్ట పరిహారం చెక్కుల పంపిణీ కౌంటర్ వద్ద రైతులు తమ గోడును వెల్లబోశారు. ఇటీవల వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం కింద ప్రభుత్వం గీసుకొండలో 1,477 ఎకరాల్లో 1,953 మందికి రూ.1.95 కోట్ల పంట నష్టం మంజూరైందన్నారు. కొందరు భూములు సాగు చేయకున్నా వారికి పంట నష్టం మంజూరు కాగా తాము పూర్తిగా నష్టపోతే సంగం పరిహారం మంజూరైందని రైతులు కానుగంటి సుధాకర్, జన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వీరగోని పరుశరాములు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

'జనసేన' నూతన కార్యాలయం ప్రారంభం

నర్సంపేట : నర్సంపేట వ్యవసాయ మార్కెట్ సమీపంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ ప్రారంభించారు. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించి కార్యకర్తలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివకోటి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గంలో పోటీ చేస్తుందన్నారు. పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో నర్సంపేట నియోజకవర్గంలో ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించి, తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై పోరాటం చేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. అనంతరం వంద మంది యువకులు, మహిళలు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ మధు, ఓర్సు రాజేందర్, షేక్ హుస్సేన్, కోల మౌనిక, లహరి, గంగుల రంజిత్, బొబ్బ పృథ్వీరాజ్, రొడ్డ శ్రీకాంత్, కల్లూరి ఐలు, అరుణ్, కార్తీక్, సుమన్, సురేష్, శివ, కృష్ణ, నితిన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.